క్లుప్తంగా

లక్ష సాయం సర్వే షురూ..

నెక్కొండ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తిదారుల ఆర్థిక చేయూతకు అర్హుల ఎంపికపై సర్వే మొదలు పెట్టారు. మండలంలో సోమవారం ఆయా గ్రామాల కార్యదర్శులు రూ. లక్ష సాయం దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి కుల వృత్తులు చేస్తున్నారా.. లేదా అని తెలుసుకుంటున్నారు. మండలంలోని 39 గ్రామ పంచాయతీల నుంచి 963 మంది బీసీ కుల వృత్తిదారులు దరఖాస్తులు చేసుకోగా వాటిని అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా లక్ష సాయం పొందాలంటే కుల వృత్తి పనులు చేస్తున్నా వారినే అర్హులకుగా ఎంపిక చేయనున్నట్లు మండలంలోని దీక్షకుంట గ్రామ కార్యదర్శి భానుప్రకాశ్ తెలిపారు. సర్వే రిపోర్టును సంబంధిత అధికారులకు నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు.

'గంగుల' క్షమాపణ చెప్పాలి

దుగ్గొండి : బీసీ పథకంలో భాగంగా గౌడలకు రూ.లక్ష చొప్పున సాయం అందిస్తామని చెప్పి మాట తప్పిన మంత్రి గంగుల కమలాకర్ గౌడ కులస్తులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడలకు సాయం అందుతుందని నమ్మి 9,700 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. గంగుల కమలాకర్ దొంగ జీఓ ద్వారా గౌడలకు సాయం అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. మాట తప్పిన మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

జూట్ బ్యాగుల అందజేత



వర్ధన్నపేట : ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులను వినియోగించవద్దని, పేపర్, జూట్ బ్యాగులను వాడుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు.

జీపీ కార్యదర్శికి గాయాలు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామారావు సోమవారం ఎదురుగా వెళ్తున్న బస్సును వెనుక నుంచి తన బైక్‌తో ఢీ కొట్టడంతో స్వల్ప గాయాలయ్యాయి.

అధికారుల నిర్లక్ష్యం.. దుక్కిటెద్దు మృతి



నల్లబెల్లి : మండలంలోని బొల్లోనిపల్లికి చెందిన కౌలు రైతు బొల్ల ఒదేలుకు చెందిన భూమిలో అచ్చు తోలేందుకు పోలుదాసరి భద్రయ్య సోమవారం కూలీకి వెళ్లాడు. కాగా విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో అవి తగిలి భద్రయ్యకు చెందిన ఎద్దు మృతిచెందింది. ఈ క్రమంలో దుక్కిలో ఉన్న విద్యుత్ వైరు ప్రమాదవశాత్తు దుక్కిని చదును చేస్తున్న ఎద్దుకు తగలడంతో కళ్లేదుటే విలవిలాడుతూ మృత్యువాతపడింది. ఇది చూసిన పోలుదాసరి భద్రయ్య గుండెలవిసేలా విలపించాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తన ఎద్దు మృతి చెందిందని బాధిత రైతు భద్రయ్య రోదిస్తూ తెలిపాడు. దుక్కిటెద్దు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని భద్రయ్య తెలిపాడు. విద్యుత్ వైరు సరిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో గేదె..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లికి చెందిన సోమర్తి సూరయ్య పాడి గేదె సోమవారం మేత కోసం గ్రామ శివారులోని వ్యవసాయ భూముల వద్దకు వెళ్లింది. మేత మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ. 60వేలు ఉంటుందని బాధితులు తెలిపారు.

నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేత



దుగ్గొండి : మండలంలోని దేశాయిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వరంగల్ నగరానికి చెందిన దాతలు మెట్టు తిరుపతిరెడ్డి, ఆత్మకూరు శ్రీనివాస్, శనిగరం సాంబయ్య, రాయపురం కృష్ణమూర్తి నోట్‌బుక్స్‌ను సోమవారం అందజేశారు. పాఠశాలకు అవసరమైన సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం పోశాలు, ఎంపీటీసీ మోర్తాల రాజు, హెచ్‌ఎం ముత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదర్, శ్రీను, జయరామరాజు, మురళీధర్, అనంతయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం రావాలి
- ఆయా పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమం ప్రారంభం



చెన్నారావుపేట: పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ రత్నమాల తదితరులు

చెన్నారావుపేట : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ రత్నమాల అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు. జూన్ 26 నుంచి జూలై 31 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. మండల నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం రజిని, మల్లయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

సన్నూరు పాఠశాలలో..

రాయపర్తి : మండలంలోని సన్నూరు ప్రాథమిక పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని సర్పంచ్ నలమాస సారయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ పొన్నం శోభ, ఉపాధ్యాయులు వెంకటరమణ, ఆరాధన, రేణుక, ఎస్‌ఎంసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురిజాలలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి రాంచందర్‌రావు సోమవారం ప్రారంభించారు.

పెద్దకొర్పోలు హైస్కూల్‌లో ..

నెక్కొండ : మండలంలోని పెద్దకొర్పోలు హైస్కూల్‌లో పఠనోత్సవ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ రహమత్ సుల్తానా సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సభిహ సుల్తానా, స్వప్న, రవీందర్, బాబు, సంజీవ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్ హైస్కూల్‌లో..

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ హైస్కూల్‌లో పఠనోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ గొర్రె కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పఠనాసక్తి కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచాలి

దుగ్గొండి : పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నామని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంఘాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పఠనోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు ప్రవీణ్‌కుమార్, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, సురేష్, రాజిరెడ్డి, దేవేందర్, వీరస్వామి పాల్గొన్నారు.

నందిగామ హైస్కూల్‌లో..

నల్లబెల్లి : మండలంలోని నందిగామ హైస్కూల్‌లో సోమవారం పఠనోత్సవ కార్యక్రమాన్ని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశాలలో మండల నోడల్ అధికారి శ్రీనివాస రావు, క్లస్టర్ హెచ్‌ఎం రామస్వామి, నందిగామ, మేడపల్లి హెచ్‌ఎంలు పున్నం యాకుబ్ రెడ్డి, రామచంద్రు, సీఆర్‌పీలు రాంబాబు, ఎస్‌ఎంసీ చైర్మన్ శంకర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం: మాట్లాడుతున్న సర్పంచ్ కవిత



నర్సంపేట రూరల్ : గురిజాల హైస్కూల్‌లో ..



నెక్కొండ: పెద్దకొర్పోలు హైస్కూల్‌లో..

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నర్సంపేట రూరల్ : ముదిరాజ్ కులస్తులను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సై రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. పాడి కౌశిక్‌రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలేష్, పెండ్యాల కృష్ణ, గోనెల భిక్షపతి, కీసరి సాంబరాజు, ముత్యం రాజు, ప్రవీణ్, సానబోయిన రాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : మండలకేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో సోమవారం ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బరపాక నవీన్, ఉపాధ్యక్షుడిగా సాధు శివ, ప్రధాన కార్యదర్శిగా జంగిలి అజయ్, కార్యదర్శులుగా అందె రాజు, ఇల్లందుల రోషన్, కోశాధికారిగా జంగిలి భాస్కర్, గౌరవ అధ్యక్షుడిగా బర్ల దేవదాసు, సభ్యులుగా మాంకలి నర్సయ్య, అకులపెల్లి అజయ్, సాధు అనిల్, జంగిలి దిలీప్, పందిర్ల ప్రశాంత్, బొమ్మకంటి సాగర్, రాఘవ, పవన్‌లను ఎన్నుకున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



పాఠశాలను బంద్ చేయిస్తున్న ఏబీవీపీ నాయకులు



రాయపర్తి మండలకేంద్రంలోని పాఠశాలలో..

నర్సంపేట : అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేటలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో శశికుమార్, రాకేష్, ఓంసాయి, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

వర్ధన్నపేట : విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేటలో పాటు మండలంలోని అన్ని విద్యాసంస్థలను బంద్ చేయించారు. వర్ధన్నపేటలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏబీవీపీ పట్టణ కార్యదర్శి వడ్డె శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో రాంచరణ్, కార్తీక్, అఖిల్, శ్రీకాంత్, రేవంత్, శివమణి, మనోజ్, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం ఏబీవీపీ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ ఉడుత నాగరాజు, శివనేత్ర, రాకేష్, సిద్దు, దినేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు నమోదు చేయించాలి



గుమ్మడి వీరభద్రం, ఏఓ

రాయపర్తి : వానాకాలంలో సాగు చేసిన పంటల నమోదును చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ఏఈఓలు అందుబాటులో ఉంటున్నారని రైతులు తమ పంటలను నమోదు చేయించుకునేందుకు సర్వేనెంబర్‌లను ఏఈఓలకు అందించేందుకు సహకరించాలని కోరారు. పంటల నమోదు చేయించుకోవడం వల్ల పండించిన ధాన్యంను సులభంగా విక్రయించుకోచ్చన్నారు. లేనిపక్షంలో ధాన్యంను విక్రయించే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పీఎం కిసాన్‌కు ఈ-కేవైసీ చేసుకోకపోవడం మూలంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అందించే పీఎం కిసాన్ పథకాన్ని కోల్పోతున్నారన్నారు.

'బలగం' మొగిలికి చేయూత

దామెర : బలగం సినిమాలో మానవ సంబంధాలను కళ్లకు కట్టినట్లు పాట పాడి.. నటించి.. ప్రేక్షకుల మన్ననలు అందుకున్న పస్తం మొగిలికి దామెర మండల కేంద్రానికి చెందిన బాగాని శ్రీకాంత్ రూ.2,500లు, 50 కిలోల బియ్యం సోమవారం అందజేశారు.

యువత మత్తుకు బానిస కావొద్దు



నర్సంపేట: అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బెజ్జంకి ప్రభాకర్



వర్ధన్నపేట: ఆశ్రితకు నగదు అందజేస్తున్న సీఐ సదన్‌కుమార్ తదితరులు

నర్సంపేట : యువత మాదక ద్రవ్యాలు(డ్రగ్స్), మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని మోడల్ హైస్కూల్(బొందబడి)లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌ఎంఎం సంస్థ, చైల్డ్ లైన్-1098ల సహకారంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిస కావొద్దని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు రమాదేవి, సునీత, సుజాత, ఉమాదేవి, శ్రీలత, కూచన శ్రీనివాసరావు, కుమారస్వామి, శ్యామ్‌ప్రసాద్, రవీందర్ పాల్గొన్నారు.

యువత, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

వర్ధన్నపేట : యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమ శిక్షణతో మెలగాలని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్, ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వర్ధన్నపేట ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరైన సీఐ సదన్‌కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. అనంతరం మాదకద్రవ్యాలపై ప్రశ్నలకు విద్యార్థులను అడిగి జవాబులు రాబట్టారు. ఐదో తరగతి చదువుతున్న అశ్రిత చక్కని సమాధానాలు చెప్పి వారిని మంత్ర ముగ్దులను చేసింది. ఆ విద్యార్థికి నగదు ప్రోత్సాహకాన్ని సదన్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై మంగ, పీసీ ముసలయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఖానాపురం : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు ఈరెల్లి రాంచందర్ అన్నారు. ఈ మేరకు ఈనెల 28న వరంగల్‌లో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పండిన కొద్ది మేర పంట కూడా ప్రకృతి వైపరీత్యాలకు పనికిరాకుండా పోతుందన్నారు. వరంగల్‌లోని నోబుల్ ఫంక్షన్ హాలులో నిర్వహించే జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సారయ్య, రాజు, వీరన్న, అంకుష్, వాగ్యా, శేఖర్, రాము పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి




వర్ధన్నపేట: వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

వర్ధన్నపేట : పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తుమ్మల ఎల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో లక్షల రూపాయల బిల్లులు చెల్లించాల్సి వస్తున్నందున ఒకటో పీఆర్‌సీ సిఫారసుకు అనుగుణంగాపెన్షనర్ల మూల వేతనం నుంచి మినహాయించి ఈహెచ్‌ఎస్ అమలు చేయాలని కోరారు. రెండో పీఆర్‌సీ నియమించి 1-7-2023 నుంచి అమలు చేసి, ఐఆర్ చెల్లించాలని తెలిపారు. నెలల తరబడి ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే చెల్లించాలన్నారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్ అందించేలా చూడాలన్నారు. రూ.398 కింద నియమించిన ఉపాధ్యాయులకు స్పెషల్ ఇంక్రిమెంట్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రఫీక్, హన్మకొండ సుధాకర్, రాజేశ్వరి, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు రామ్మోహనాచారి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మండల ప్రధాన కార్యదర్శి ఉస్మాన్‌ఖాన్, ఉపాధ్యక్షుడు ఎండీ రహీం, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రయ్య, సోమలక్ష్మి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, ప్రేమసీల, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



పర్వతగిరి: సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

ఖానాపురం : గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మిక జేఏసీ అధ్యక్షుడు కాసు యాకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ సుమనవాణికి సోమవారం వినతిపత్రం అందజేశారు. జూలై 6నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్‌పాషా, కోశాధికారి ఉపేందర్, గౌరవ అధ్యక్షుడు కుమారస్వామి, యాకుబీ, హచ్యా, విజయ్, పాపయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

6నుంచి రాష్ట్రవ్యాప్త నిరధిక సమ్మె

పర్వతగిరి : జూలై 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలంగాణ గ్రామపంచాయతీ అండ్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండల అధ్యక్షుడు నకరకంటి రామచందర్ తెలిపారు. ఈ మేరకు ఎంపీడీఓకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వెంకన్న, పి.మహేందర్, మౌనిక, యాకయ్య, కుమారస్వామి, రాజు, దేవేందర్, దీనయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంపాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, గారె ఉపేందర్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. జిల్లా కోశాధికారి తాటికాయల పద్మ, మూనావత్ శ్రీను, రాజు, ఐత మల్లయ్య, కోమల, యాకయ్య, యాకమ్మ, గారె ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారు

చెన్నారావుపేట : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామాభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని సర్పంచ్ గొడిశాల మమతసదానందం అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని పాలకేంద్రం పక్కనే ఉన్న స్థలాన్ని ప్రభుత్వ న్యాయవాది ఆక్రమించుటకు యత్నిస్తున్నాడని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పల్లె దవాఖానా మంజూరు అయిందని, పాలకేంద్రం పక్కనే ఉన్న స్థలంలో భవన నిర్మాణానికి తీర్మానం చేసి పంపించామన్నారు. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

భ్రమరాంభకు ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట : ఆషాఢ మాస సోమవారం శుక్ల అష్టమిని పురస్కరించుకొని భ్రమరాంభ అమ్మవారికి అర్చన, అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తులసి మాలతో అలంకరించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

విశ్వనాథంకు అవార్డు

సంగెం : మండల కేంద్రానికి చెందిన చిందుయక్షగాన కళాకారుడు గడ్డం విశ్వనాథంకు క్రాంతిజ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ క్రాంతి జ్యోతి ఎక్సలెన్స్ అవార్డు-202ను అందజేశారు. విభిన్న రంగాల్లో సేవలందించినందుకు గుర్తుగా అవార్డు అందజేసినందుకు విశ్వనాథం ఆనందం వ్యక్తం చేశారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేట పదోవార్డు శివనగర్‌కు చెందిన బోయ లచ్చమ్మ సోమవారం మృతిచెందారు. కాగా లచ్చమ్మ మృతదేహంపై స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొంతి పరామర్శ




నర్సంపేట ఏడో వార్డుకు చెందిన పెండెం రాములు, ఆరోవార్డుకు చెందిన ఓరగంటి సమ్మయ్య సోమవారం మృతి చెందారు. కాగా వీరి మృతదేహాలపై మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన చిదురాల మారయ్య ఇటీవల వడదెబ్బతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు పరామర్శించారు.

చర్య తీసుకోవాలి



నర్సంపేట రూరల్ : అనుమతి లేకుండా కొనసాగుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేట మండల ఎమ్మార్సీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ రత్నమాలకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్, అనుమతి లేకుండా డఫోడిల్స్ కోబ్రాంచ్ పాఠశాలను నడిపిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తుందన్నారు. తక్షణమే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రశాంతి, రవీందర్, సంతోష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని కమ్మపల్లి జెడ్పీఎస్‌ఎస్‌లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం సన్మానం చేసినట్లు దాసరి చారిటబుల్, విద్యా ట్రస్ట్ చైర్మన్ దాసరి రాజిరెడ్డి అన్నారు. అలాగే విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించారు. ఇన్‌చార్జ్ కోట ప్రశాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభినందన

నర్సంపేట : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అక్షరద స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కూచిపూడి నాట్యం ప్రదర్శించి అంతర్జాతీయ స్వర్ణ నంది సాహితీ పురస్కారాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి సోమవారం పురస్కారాలు గెలుచుకున్న విద్యార్థులను సత్కరించి అభినందించారు.

పంట నష్టపరిహారం అందించాలి

గీసుకొండ : మార్చి నెలలో కురిసిన వడగళ్ల వర్షానికి పరకాల నియోజకవర్గ ప్రాంతంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని పీసీసీ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి నెలలో కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటల నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం గతంలో ఎంతో హడావుడి చేసిందని, నాలుగు నెలలు కావస్తోన్నా ఇప్పటి వరకూ నష్టపరిహారం చెల్లించలేదన్నారు. రైతులకు నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. ఈ వారంలోపు రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. తుమ్మనపల్లి శ్రీనివాస్, కాగిత బిక్షపతి, మణిగోపాల్, నాగారపు స్వామి, దౌడు భరత్, రహీం, దుపాకి సంతోష్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274